# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com


## కన్య శిక్ష ప్రవేశ్ ఉత్సవ్ అభియాన్‌ను ప్రశంసించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, మార్చి 8:"మరింత మంది బాలికలు విద్య యొక్క సంతోషాన్ని పొందేందుకు పూచీ పడేటటువంటి ఒక మార్గదర్శకమైన ప్రయాస యే 'కన్య శిక్ష ప్రవేశ్ ఉత్సవ్ అభియాన్' " అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమం సఫలం అయ్యే దిశ లో కృషి జరగాలి అని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక్క బాలిక విద్యా బుద్ధులు నేర్చుకొని నైపుణ్యం సంపాదించుకొనేటట్లు చేసేందుకు ఈ ఉద్యమాన్ని చేపట్టడమైంది.

మహిళల మరియు బాలల వికాసం శాఖ కేంద్ర మంత్రి శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ చేసిన ఒక ట్వీట్ కు ప్రధాన మంత్రి సమాధానాన్ని ఇస్తూ:

"మరింత మంది బాలికలు విద్య తాలూకు సంతోషాన్ని పొందేటట్లు పూచీ పడేటటువంటి ఒక మార్గదర్శక ప్రయాసే ఇది! రండి, మనం అందరం ఒక దేశం గా కలసి కదిలి, ఈ ఉద్యమాన్ని విజయవంతం చేద్దాం" అని అందులో పేర్కొన్నారు.


హైదరాబాద్ | బుధవారం 9-3-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 180 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఫ్లోరిడా అడవుల్లో మంటలు - 15వేల ఎకరాలు దగ్ధం

న్యూఢిల్లీ, మార్చి 8:ఫ్లోరిడా అడవిలో మంటలు చెలరేగుతూనే ఉన్నాయి. అమెరికాలోని ఆగ్నేయ రాష్ట్రమైన ఫ్లోరిడా అడవుల్లో మంటలు చెలరేగడంతో ఇప్పటి వరకు 15వేల ఎకరాలు దగ్ధం అయ్యాయి. ఫ్లోరిడా ఫారెస్ట్ లో చెలరేగుతున్న మండలను అదుపులోకి తెచ్చేందుకు వైల్డ్‌ల్యాండ్ అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవా విభాగాల సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారని వార్తా సంస్థ జిన్హువా నివేదించింది. ఈ అగ్రిప్రమాదం వల్ల ఫ్లోరిడాలోని బే కౌంటీలో ప్రాంతంలో ఉన్న దాదాపు 1,100 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అడ్కిన్స్ అవెన్యూలో జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఇందులో 12 మందిగి గాయాలు అయ్యాయని వార్తా సంస్థ ంఖ తెలిపింది. మరో వార్తా సంస్థ ఎంబెూ నివేదిక, ఫ్లోరిడా ఫారెస్ట్ సర్వీస్ ప్రకారం.. " స్థిరమైన గాలులు, పొడిగా, దట్టంగా చనిపోయిన చెట్లు ఉండటంతో ఈ మంటలు మరింతగా వ్యాపిస్తున్నాయని, గత రెండు రోజుల నుంచి ఇవి మరింతగా ఎక్కువయ్యాయని తెలిపాయి.

## పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది పాత్ర కీలకం: హోం మంత్రి

హైదరాబాద్, మార్చి 8:పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది పాత్ర కీలకమని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. మంగళవారం రాఉఖాగా నియమించిన మధులతకు శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈసందర్భంగా హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. "సీఎం కేసీఆర్ మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇండియాలో ప్రతీ రోజు ఉమెన్స్ డేనే... మన దేశంలో మహిళలను గౌరవించుకుంటాం... ఫారెన్ కంట్రీస్‌లో అలా ఉండదు... వారి సంఖ్య కూడా పెరిగింది.. అన్నీ పోలీసుస్టేషన్లలో మహిళా సిబ్బందికి అన్నీ వసతులు కల్పిస్తున్నాం. వాష్, ఫీడ్ రూమ్స్, డ్రెస్సింగ్ రూమ్స్ కట్టిస్తున్నాం. మహిళలు అన్నీ రంగాలలో పైకి రావాలి. సీఎం కేసీఆర్ ఏ పథకంలో అయిన మొదటి ప్రాధాన్యం మహిళలకే ఇస్తున్నారు" అని హోం మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు.

"తెలంగాణ పోలీస్ ఇండియాలోనే నెంబర్ వన్‌గా ఉంది. తెలంగాణ ప్రజలకు పోలీస్ మీద నమ్మకం భరోసా ఉంది అంటే వాళ్ల పని తీరుకు నిదర్శనం. మన దగ్గర నెంబర్ వన్ లా అండ్ ఆర్డర్ ఉంది. షీ టీమ్స్, భరోసా సెంటర్స్, మహిళల భద్రత కోసం అద్భుతంగా పని చేస్తున్నాయి. మహిళ పోలీసులు అద్భుతంగా పని చేస్తున్నారు. మహిళలు రక్షణ రంగంలో కూడా దూసుకెళ్తున్నారు. రోజూ మహిళలను గౌరవిస్తేనే, ప్రతీ రోజు ఉమెన్స్ డే నే అవుతుంది" అని హోం మంత్రి మహమూద్ అలీ వ్యాఖ్యానించారు.

"అన్నీ రంగాల్లో మగ వారితో సమానంగా మహిళలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.. డైనమిక్ సీఎం దొరకడం మన అదృష్టం.. గాడ్ గిఫ్ట్...రాష్ట్రాములో శాంతి భద్రతలు, మహిళా రక్షణ, అద్భుతంగా ఉంది. మొదటి సారి మహిళను రాఉఖాగా నియమించడం సిటీ పోలీస్ శాఖలో శుభ పరిణామం... హైదరాబాద్‌లో అన్నీ రకాల సంప్రదాయాలు ఉన్నాయి, సిటీ పోలీస్ పని తీరు వల్ల అన్నీ నక్రమంగా జరుగుతున్నాయి.. సీఎం కేసీఆర్ పోలీస్ శాఖకు హై టెక్నాలజీ వాహనాలు ఇచ్చారు. డయల్ 100కు కాల్ చేసిన వెంటనే పోలీసులు వస్తున్నారు" అని హోం మంత్రి మహమూద్ అలీ తెలిపారు.

## వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంగ్లీష్ మీడియంలో బోధన : సీఎం కేసీఆర్

వనపర్తి, మార్చి 8: : వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. వనపర్తి జిల్లా వేదికగా మన ఊరు - మన బడి కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మన ఊరు - మన బడి పైలాన్‌ను సీఎం కేసీఆర్, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కేసీఆర్ ప్రసంగించారు. మన ఊరు మనబడి కార్యక్రమం ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయనుందని తెలిపారు. దీనికి వనపర్తి జిల్లా వేదికగా శ్రీకారం చుట్టాం. వనపర్తికి ఆ గౌరవం దక్కుతుంది. తామంతా కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని పైకి వచ్చిన వాళ్లమే అని పేర్కొన్నారు. మీ ముందు ఈ హోదాలో నిలబడ్డామంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఆ రోజు గురువులు చెప్పిన విద్యనే కారణం. భవిష్యత్‌లో చాలా చక్కటి వసతులు పాఠశాలల్లో నిర్మాణం కాబోతున్నాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఆంగ్ల బోధన కూడా ప్రారంభం కాబోతుందన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మీ భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కోరుకుంటున్నాను అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.


చరిత్రలో నేటినిజం

కం॥ ఆకెట్టు కొనెడి రూపము
ప్రాకెటమున నుండెడి ఉబలాటమునన్
వ్యాసులకును దాలగింపన
"భాకర్ష్ణాస్త్ర శిష్ట" జయములనొందున్ !!

(మార్చి 9 తబలిస్టు జాకీర్‌హుసేన్ పుట్టిన రోజు...)

-రాధశ్రీ

సెల్: 9494481210

## సుమీ నగరంపై బాంబుల వర్షం.. తొమ్మిది మంది మృతి

న్యూఢిల్లీ, మార్చి 8:గత పదిరోజులకు పైగా ఉక్రెయిన్ వర్సెస్ రష్యా వార్ కొనసాగుతోంది. ఉక్రెయిన్‌పై రష్యా బాంబుల వర్షం కురిపిస్తోంది. ఓవైపు కాల్పుల విరమణ అంటూనే మరోవైపు దాడులు చేస్తోంది. తాజాగా సుమీ నగరంపై జరిగిన బాంబుదాడిలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తీవ్రంగా గాయపడినట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది.

## మహిళా సాధికారికత విషయమై అసాధారణమైన కృషికి గుర్తింపుగా 29 మంది మహిళలకు అందజేత

న్యూఢిల్లీ, మార్చి 8:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి శ్రీ రామ్ నాథ్ కోవింద్ 2020 మరియు 2021 సంవత్సరాలకు సంబంధించి 'నారీ శక్తి పురస్కార్'లను ప్రదానం చేశారు. 2020 మరియు 2021 సంవత్సరాలకు సంబఃదించి మొత్తం 29 అత్యుత్తమ మరియు అసాధారణమైన మహిళా సాధకులకు ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఇరవై ఎనిమిది అవార్డులను (2020 మరియు 2021 సంవత్సరాలకు సంబంధించి ఏడాదికి 14)- 29 మంది మహిళలకు ప్రదానం చేశారు, ముఖ్యంగా బలహీన మరియు అట్టడుగు వర్గాలకు చెందిన మహిళల సాధికారత కోసం విశేష కృషి చేసిన వారి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులను అందజేశారు.

మహిళా సాధికారత మరియు సాంఘిక సంక్షేమం కోసం వారి నిర్విరామ సేవకు గుర్తింపుగా, మహిళలు మరియు సంస్థలకు మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నారీ శక్తి పురస్కారాన్ని అందజేస్తుంది. మహిళలను గేమ్ ఛేంజర్‌గా మరియు సానుకూల మార్పుకు ఉత్ప్రేరకాలుగా కీర్తించేందుకు వీలుగా ఈ అవార్డులను కేంద్రం అందిస్తోంది.

కోవిడ్-19 మహమ్మారి సృష్టించిన ప్రబలమైన ప్రతికూల పరిస్థితుల కారణంగా 2020 సంవత్సరంలో నారీశక్తి అవార్డుల వేడుకను 2021లో నిర్వహించడం సాధ్యం కాలేదు. దీంతో ఈ ఏడాది రెండు సంవత్సరాలకు సంబంధించిన అవార్డుల ప్రదానం జరిగింది.

## ఉక్రెయిన్ నుంచి తిరిగొచ్చిన నెల్లూరు విద్యార్థులు

నెల్లూరు, : ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎందరో విద్యార్థులు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలోనే 31 మంది నెల్లూరు జిల్లాకు చెందిన విద్యార్థులు క్షేమంగా వారి స్వస్థలాలకు చేరినట్లు జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు వెల్లడించారు. ఉక్రెయిన్‌లో ఏర్పడిన యుద్ధ వాతావరణం పరిస్థితుల నేపథ్యంలో తమ బిడ్డల పరిస్థితి ఏమిటన్న ఆందోళనతో తల్లడిల్లిన తల్లిదండ్రులకు జిల్లా యంత్రాంగం కొండంత అండగా నిలిచింది. కలెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు నేతృత్వంలో అధికారులు విద్యార్థులను సురక్షితంగా జిల్లాకు తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేశారు.

ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్తూ వారి నుంచి అన్ని వివరాలు సేకరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమచారం ఇచ్చి విద్యార్థులను సురక్షితంగా తీసుకురావడంలో జిల్లా యంత్రాంగం అవిరళంగా కృషి చేసింది. విద్యార్థుల క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు వారి తల్లిదండ్రులకు చేరవేస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు.

ఉక్రెయిన్‌లో యుద్ధం మొదలైనప్పటి నుంచి అక్కడున్న మన విద్యార్థులను వెనక్కి తీసుకొచ్చేందుకు అధికారులు ఎంతో కృషి చేశారు.

సోమవారం నాటికి జిల్లాకు చెందిన మొత్తం విద్యార్థులు ఉక్రెయిన్ నుంచి జిల్లాలోని వారి స్వస్థలాలకు చేరుకున్నారు. దీంతో వారి తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ బిడ్డలను సురక్షితంగా తీసుకువచ్చేందుకు శ్రమించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు ప్రత్యేక చొరవ, నిరంతర పర్యవేక్షణతో తామంతా క్షేమంగా ఇంటికి చేరామని విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు

## ఈటల తనకు తాను ఎక్కువ ఊహించుకుంటున్నారు: బాల్క సుమన్

హైదరాబాద్, మార్చి 8: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టీఆర్ఎస్ నేత బాల్క సుమన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈటల రాజేందర్ తనకు తాను ఎక్కువ ఊహించుకుంటున్నారన్నారు.

తమతో ఉంటే ట్రెజరీ బెంచ్‌లో కూర్చున్నాడని... తమను విడిచాక రోడ్డుమీద కూర్చున్నాడని బాల్క సుమన్ ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి అధికార అహంకారంతో మాట్లాడుతున్నారన్నారు. కిషన్ రెడ్డికి దమ్ముంటే నియోజకవర్గాల పెంపు బిల్లుకు ఆమోదం తెలుపాలన్నారు. బీజేపీకి గత ఎన్నికల కంటే ఎక్కువ సీట్లలో డిపాజిట్లు రావని ఈటల పేర్కొన్నారు.

## మహిళా పారిశ్రామిక పార్కుల్లో 10 శాతం పెట్టుబడి రాయితీ : మంత్రి కేటీఆర్

సంగారెడ్డి, మార్చి 8 (నేటినిజం ప్రతినిధి):రాష్ట్రంలోని మహిళా పారిశ్రామిక పార్కుల్లో 10 శాతం పెట్టుబడి రాయితీ ఇస్తామని, వారు ఎదగడానికి సహకారం అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్ని రకాల తోడ్పాటును అందిస్తుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తాన్‌పూర్‌లో మహిళా పారిశ్రామిక పార్కును మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా పారిశ్రామిక వేత్తలు ఏర్పాటు చేసిన ఫ్లో ఇండస్ట్రియల్ పార్క్ పైలాన్‌ను కేటీఆర్ ఆవిష్కరించారు.

అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటైన ఏకైక కేంద్రం వీ హబ్ అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటైన వీ హబ్‌కు సీఈవోగా దీప్తి ఉన్నారు.

వీ హబ్ సందర్శించి మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. వీ హబ్ ఇప్పటికే 2,194 స్టార్టప్‌లను రూపకల్పన చేసింది. ఇందు కోసం రూ. 66.3 కోట్ల నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. స్టార్టప్ నిధులతో 2,800 మందికి ఉపాధి కల్పన సృష్టించామని పేర్కొన్నారు.

దేశంలో తొలిసారి మహిళా పారిశ్రామికవేత్తల కోసం ఉద్యామిక అనే కొత్త కార్యక్రమం చేపట్టామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

వారి ఫిర్యాదులను కూడా పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యామికలో భాగంగా సంప్రదింపుల కమిటీ ఏర్పాటు చేశామన్నారు.

ఈ కమిటీ ద్వారా ప్రాసెస్, రివ్యూ, ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. సులభతర వాణిజ్యానికి కార్పస్ ఫండ్ ఏర్పాటు కావాలన్నారు. ప్రపంచ స్థాయి ఉత్పత్తులతో పురోభివృద్ధి సాధించాలని ఆశిస్తున్నాను అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలకు 15 రోజుల్లోనే అనుమతి ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 18 వేల పరిశ్రమలకు అనుమతులు ఇచ్చామన్నారు. ప్రయివేటు రంగంలో లక్షల సంఖ్యలో ఉద్యోగ కల్పన కల్పించామన్నారు. ప్రపంచానికి వ్యాక్సిన్లు అందించే కేంద్రంగా హైదరాబాద్ మారిందన్నారు.

ఏరోస్పేస్, డిఫెన్స్, హెల్త్ కేర్ రంగంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ ఫార్మాస్యూటికల్ ఆఫ్ ఇండియాగా మారిందని కేటీఆర్ తెలిపారు.

## మహిళా శక్తికి సెల్యూట్ - ట్వీట్ చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, మార్చి 8:మహిళా శక్తికి సెల్యూట్ చేశారు భారత ప్రధాని నరేంద్ర మోడీ. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం "గౌరవంతో పాటు అవకాశాలకు ప్రాధాన్యతనిస్తూ" వివిధ పథకాల ద్వారా మహిళా సాధికారతపై దృష్టి సారిస్తుందని అన్నారు. "మహిళా దినోత్సవం నాడు, మా నారీ శక్తికి.. విభిన్న రంగాలలో వారు సాధించిన విజయాలకు నేను వందనం (సెల్యూట్) చేస్తున్నాను. భారత ప్రభుత్వం గౌరవం ..అవకాశాలకు ప్రాధాన్యతనిస్తూ తన వివిధ పథకాల ద్వారా మహిళా సాధికారతపై దృష్టి సారిస్తుందని మోడీ ట్వీట్ చేశారు.

భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో మహిళలను అగ్రగామిగా తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు తమ ప్రభుత్వం చేస్తున్నదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.

"ఆర్థిక సమ్మేళనం నుండి సామాజిక భద్రత, నాణ్యమైన వైద్యం, గృహనిర్మాణం, విద్య, వ్యవస్థాపకత, భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో మా నారీ శక్తిని ముందంజలో ఉంచడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. రానున్న కాలంలో ఈ ప్రయత్నాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయి" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరో ట్వీట్‌లో పేర్కొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్‌లోని ధోర్డోలోని మహిళా సెయింట్ క్యాంప్‌లో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై సెమినార్‌లో ప్రధాని మోడీ ప్రసంగిస్తారు.

సమాజంలో మహిళా సాధువుల పాత్రను, మహిళా సాధికారతకు వారు చేస్తున్న కృషిని గుర్తించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ప్రధాని మంత్రి కార్యాలయం వివరాల ప్రకారం.. ధోర్డోలో జరిగే సెమినార్‌కు 500 మంది మహిళా సాధువులు హాజరవుతారని తెలిపారు. సెమినార్‌లో సంస్కృతి, మతం, స్త్రీ ఉద్ధరణ, భద్రత, సామాజిక స్థితిగతులు మరియు భారతీయ సంస్కృతిలో మహిళల పాత్రపై సెషన్‌లు నిర్వహిస్తారు. మహిళలు సాధించిన విజయాలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలపై కూడా చర్చించనున్నారు. ఈ సెమినార్‌లో కేంద్ర మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ, కేంద్ర సహాయ మంత్రులు సాధ్వి నిరంజన్ జ్యోతి .. భారతి ప్రవీణ్ పవార్ కూడా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సాధ్వి రితంబర, మహా మండలేశ్వర్ కనకేశ్వరి దేవి తదితరులు పాల్గొననున్నారు.

## మహిళా అధికారులను చూసి గర్వపడుతున్నా: సీపీ ఆనంద్

హైదరాబాద్, మార్చి 8: నగర పోలీసుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హోం మంత్రి మహమ్మద్ అలీ, సీపీ సీవీ ఆనంద్, అడిషనల్ సీపీ సిట్ ఏఆర్ శ్రీనివాస్, డీసీపీ చందనా దీప్తి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ ఆనంద్ మాట్లాడుతూ మహిళా అధికారులను చూసి గర్వపడుతున్నానన్నారు. అన్ని రంగాల్లో మహిళల పాత్ర పెరుగుతోందని తెలిపారు. యుద్ధరంగంలో కూడా మహిళలు పాల్గొనే స్థాయికి ఎదిగారని అన్నారు.

మహిళల పాత్ర గురించి సినిమాల్లో బాగా చూపిస్తున్నారని... ఈమధ్య కాలంలో మహిళల ప్రాధాన్యతపై మంచి సినిమాలు వచ్చాయన్నారు.

సినిమాలు చూసి చాలా మంది మహిళలు ఇన్స్పైర్ అయి పోలీస్ యూనిఫామ్ వేసుకుంటున్నారని ఆయన తెలిపారు. పోలీస్ విధులు కత్తిమీద సాము లాంటిదన్నారు. మహిళలకు కుటుంబ పరంగా అందించే అన్ని సహకారాలు డిపార్ట్‌మెంట్‌లో అందించాలనేది తన ఆలోచన అని తెలిపారు. మహిళలు జీడీపీలో కూడా భాగం పంచుకుంటున్నారని చెప్పారు. స్వతంత్ర హక్కులు మహిళలకు కల్పించాలన్నారు. రాష్ట్రంలో 700 పోలీస్ స్టేషన్‌లు ఉంటే మూడింటిలో మాత్రమే మహిళా ఎస్‌హెచ్‌వోలు ఉన్నారని చెప్పారు. 170 సంవత్సరాలు చరిత్ర ఉన్న హైదరాబాద్ పోలీస్ విభాగంలో మహిళా ఎస్ఎచ్ఓలు లేరని... దీంతో మొట్టమొదటి మహిళ ఎస్ఎచ్ఓను లాలగూడా పీఎస్‌లో నియమించామని సీపీ తెలిపారు.

పోలీసు స్టేషన్‌లో కేవలం 60 శాతం మాత్రమే మహిళలకు ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజనకు ముందు 20 శాతం ఉంటే విభజన అనంతరం పరిస్థితులు మెరుగు పడ్డాయని చెప్పారు. పని ప్రదేశంలో అసమానతలు ఉండకుండా ఉండాలన్నారు. దేశంలో ప్రతి ఎయిర్ పోర్ట్‌లో సీఐఎస్ఎఫ్ మహిళా అధికారులు సంఖ్య ఎక్కువగా ఉంటోందని అన్నారు. సీఐఎస్ఎఫ్ మహిళా పోలీస్ అధికారులను స్ఫూర్తిగా తీసుకుని... ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్ళాలని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# జీవకోటికి ప్రాణాంతకం ప్లాస్టిక్ కాలుష్యం

## (ఐరాస పర్యావరణ అసెంబ్లీ తాజా తీర్మానం ఆధారంగా)

యూయన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రాం (ఐరాస పర్యావరణ కార్యక్రమం) కేంద్ర కార్యాలయం, కెన్యాలో ఇటీవల జరిగిన ఐరాస పర్యావరణ అసెంబ్లీ సమావేశంలో ప్లాస్టిక్ కాలుష్య దుష్ప్రభావాలను గుర్తించి ప్రపంచ మానవాళి తగు చర్యలు తీసుకుంటూ ప్లాస్టిక్ రహిత సమాజా నిర్మాణంలో చురుకైన బాధ్యతను తీసుకోవాలని కోరారు. జీవ అవిచ్ఛిన్న విషపూరిత ప్లాస్టిక్ వాడకాన్ని నేరసమానంగా భావిస్తూ చట్టబద్ధత కలిగించాలని సూచించారు. పర్యావరణ సంబంధ ఖనిజాలు, లోహాల నియంత్రణ చర్యలు తీసుకోవాలని, సుస్థిరాభివృద్ధి దిశగా ఉత్పత్తి, వినియోగ రంగాలు నవ్య నడకలు జరపాలని, వీటికి కావలసిన మౌళిక వనరులు కల్పించడం అనివార్యమని తెలిపారు. జీవవైవిధ్య పర్యావరణ ఆరోగ్య పరిరక్షణకు సహజ ప్రకృతి-ఆధార సమాధానాలు వెతకాలని నిర్ణయించారు. కరోనా అనంతర రికవరీలో భాగంగా పర్యావరణ హిత సుస్థిర చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. 2015 వాతావరణ మార్పుల ప్యారిస్ ఒప్పందం ఆధారంగా ఐరాస సభ్యదేశాలు విధిగా ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనకు ప్రతినబూనాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ కాలుష్య అంతానికి చేపట్టవలసిన కార్యాచరణను చర్చించిన సమావేశంలో 175 ఐరాస సభ్యదేశాలు, 3,400 సభ్యులు, 1,500 మంది ఆన్‌లైన్ హాజరు, 79 మంత్రులు, 17 హైలెవల్ అధికారులు పాల్గొన్నారు. 01 మార్చి 2024లో మరోసారి సమావేశం కావాలని, అంత వరకు ప్రపంచ దేశాలు తీసుకోవలసిన చర్యలను సూచించారు.

భూమాతకు చేటు చేసే ప్లాస్టిక్ కాలుష్య విష ప్రభావంతో శిలావరణం, జలావరణం, జీవావరణం, వాతావరణం ప్రభావితం కావడం పెను ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ప్లాస్టిక్ భూతాన్ని కట్టడి చేయటానికి అంతర్జాతీయ సమన్వయం, సహకారం కనీస అవసరమని తెలిపారు. జీవవైవిధ్యం, రసాయనాలు, వ్యర్థాలు, ప్లాస్టిక్ లాంటివి దగ్గరి సంబంధాన్ని కలిగి ఉంటాయని మరువరాదు. ఆరోగ్యకరమైన వాతావరణ వ్యవస్థ స్థాపనలో హరిత క్షేత్రాలు, వ్యర్థ రసాయనాల నియంత్రణ, నత్రజని నియంత్రణ, జీవవైవిధ్యం సంక్లిష్ట సవాళ్ళు ఇమిడి ఉంటాయి. ప్లాస్టిక్స్ వాడకంతో వ్యర్థాల తగ్గుదల, శక్తి ఆదా, వాహనాల బరువు తగ్గడం, కార్బన్ ఉద్గారాల తగ్గుదల, నాణ్యమైన ఉత్పత్తులు, తక్కువ ధర, నీటి నిరోధకత, లాంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయని మరువరాదు.

ప్లాస్టిక్ కాలుష్య విషవలయంలో భూగోళం:

విచక్షణారహితంగా, విచ్చలవిడిగా ప్లాస్టిక్ తయారీ, వాడకం, పారవేయడం అనే ప్రమాదకర అంశాలను మరోసారి పునర్‌సమీక్షించాల్సిన సమయం ఆసన్నమైంది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు పర్యావరణ ప్రతికూల కారకులుగా గత రెండు దశాబ్దాలుగా మానవాళిని తీవ్రంగా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నిమిషానికి ఒక మిలియన్ ప్లాస్టిక్ బాటిళ్లు అమ్మబడుతూ, ఏడాదికి 5 ట్రిలియన్ ప్లాస్టిక్ సంచులు వినియోగించబడుతున్నాయి. ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో 50 శాతం ఒకేసారి వాడి పారవేయడం అత్యంత ప్రమాదాలకు నెలవు అవుతున్నది. ప్లాస్టిక్, మైక్రోప్లాస్టిక్‌లు భూగోళంపై సర్వవ్యాప్తం అవుతూ పర్యావరణంలో ఒక భాగంగా 'ప్లాస్టిస్ఫియర్' ఏర్పడే ప్రమాదం ఏర్పడింది. 1950-70ల మధ్య తక్కువ పరిమాణంలో ప్లాస్టిక్ ఉత్పత్తి, వాడకం ఉండడంతో కొంత వరకు నియంత్రించే స్థాయిలోనే ఉండేది. 2000-10 మధ్య అపరిమితంగా, విచక్షణారహితంగా ప్లాస్టిక్ వాడడానికి ప్రతి ఒక్కడు బానిసలా అలవాటు పడడంతో ప్రమాదం అదుపుతప్పడం ప్రారంభమైంది. నేడు విశ్వ జనాభా బరువుకు సమానంగా ఏడాదిలో దాదాపు 300 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు విసర్జించబడుతున్నాయి. 2050 నాటికి 34 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి కానుందని అంచనా. దాదాపు 98 శాతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి శిలాజ ఇంధనాలతో తయారవుతున్న కారణంగా కార్బన్ ఉద్గారాలు కూడా పెరగడం తప్పనిసరి అవుతున్నది. వ్యర్థ ప్లాస్టిక్‌లో 10 శాతం మాత్రమే రీసైకిల్ అవుతున్నది. ఫుడ్ ర్యాపర్స్, సిగరెట్ ఫిల్టర్స్, ప్లాస్టిక్ బాటిల్స్, బాటిల్ క్యాప్స్, గ్రాసరీ బ్యాగ్స్, ప్లాస్టిక్ స్ట్రాస్, ఫుడ్ కంటేనర్స్, పెన్స్, ఫర్నీచర్స్, టూత్ బ్రష్‌లు లాంటివి పర్యావరణ విచ్ఛిన్నకారులుగా ఆధునిక మానవుడికి సవాలు విసురుతున్నాయి.

ప్లాస్టిక్ కాలుష్య కారకాలన్నీ సముద్రాలు, నదులు, సరస్సులు, నీటి వనరులు, మురికి కాలువలు, భూగర్భం చేరి దాదాపు నాలుగు శతాబ్దాల పాటు జీవవిచ్ఛిన్నం కాకుండా మానవాళి ఆరోగ్యానికి అవరోధంగా, జలచరాలకు ప్రాణాంతకంగా మారడం అత్యంత ప్రమాదకరమైన కాలుష్య అంశంగా చెప్పబడింది. విశ్వవ్యాప్త సాగర గర్భాల్లో దాదాపు 200 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ భూతం తిష్ట వేసిందని అంచనా వేస్తున్నారు. 2016లో ఏడాదికి దాదాపు 14 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వాతావరణ వ్యవస్థకు చేరుతుండగా, 2040 నాటికి సాలీన 37 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థం మానవాళి మెడకు చుట్టుకోనుంది. ప్రతి ఏట ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న 1,000 నదులలో సాలీన 2.7 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ సముద్రానికి చేరుతున్నది. నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణంగా నిలుస్తున్న జీవ అవిచ్ఛిన్నం ప్లాస్టిక్ వ్యర్థాలు విషాన్ని గుప్పించే కాలుష్య కారకాలుగా నిలుస్తూ జీవవైవిధ్యానికి, ప్రజారోగ్యానికి, జలచరాల మనుగడకు సవాలుగా నిలుస్తున్నాయి. ప్లాస్టిక్ అవశేషాలు కలిగిన సముద్ర ఆహారాన్ని తీసుకొని ప్రజలు అనారోగ్యం పాలౌతున్నారు. ప్లాస్టిక్ ప్యాకెట్లలోని ఆహార పదార్థాలు తినడంతో మానవ శరీరంలోకి ప్లాస్టిక్ విషం చేరుతోంది. ప్లాస్టిక్ బాటిల్ పానీయాలు సేవించడం ద్వారా మైక్రోప్లాస్టిక్స్ శరీరంలోకి చేరుతున్నది. మానవాళి ధరిస్తున్న వస్త్రాల శోషణ ధర్మం ద్వారా ప్లాస్టిక్ శరీరంలోకి ప్రవేశిస్తున్నది. వ్యర్థాలను కాల్చి వేయడంతో ప్లాస్టిక్ అవశేషాలు ఊపిరితిత్తులను చేరుతున్నాయి. ఐరాస తీర్మానానికి ఆమోదం తెలుపుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, జీవవిచ్ఛిన్న ప్లాస్టిక్ వాడకాన్ని ప్రోత్సహించడం, ప్రమాదకర ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించడం లాంటి చర్యలు మాత్రమే ప్లాస్టిక్ కాలుష్యం నుంచి ప్రజలను, జీవకోటిని, వాతావరణ వ్యవస్థను, ప్రకృతి సహజత్వాన్ని కాపాడుతాయని నమ్ముదాం. గరళ ప్లాస్టిక్ లేని ప్రశాంత ఆరోగ్యకర ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# యప్ టీవీలో డీడీ ఇండియా - గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ వేదికగా ఛానెల్ పరిధి మరింత విస్తృతం

న్యూఢిల్లీ, మార్చి 8:డీడీ ఇండియా ఛానెల్ ప్రపంచ వ్యాప్తంగా తన విస్తృతిని విస్తరించడానికి.. గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లలో వివిధ అంతర్జాతీయ పరిణామాలపై భారతదేశ దృక్పథాన్ని తెలియజేయడానికి, భారతదేశ సంస్కృతి మరియు విలువలను ప్రపంచానికి ప్రదర్శించడానికి వీలుగా తన దృష్టిని కేంద్రీకరించింది. దీనికి అనుగుణంగా భారతదేశపు ప్రజా బ్రాడ్‌కాస్టింగ్ వ్యవస్థ ప్రసార భారతి ప్రపంచవ్యాప్తంగా ఉన్న టెలివిజన్ వీక్షకులకు గేట్‌వే అయిన ఓవర్-ది-టాప్ (ఓటీటీ) ప్లాట్‌ఫారమ్ అయిన 'యప్' టీవీతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. దీంతో డీడీ ఇండియా ఇప్పుడు అమెరికా, బ్రిటన్, యూరప్, మిడిల్ ఈస్ట్, సింగపూర్, ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్‌లలో యప్ టీవీ యొక్క ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉండనుంది. డీడీ ఇండియా, ప్రసార భారతి యొక్క అంతర్జాతీయ ఛానెల్, ప్రపంచానికి భారతదేశం యొక్క గవాక్షం. ఛానెల్ తన వివిధ కార్యక్రమాల ద్వారా అంతర్జాతీయ వీక్షకులకు అన్ని దేశీయ మరియు ప్రపంచ పరిణామాలపై భారతదేశ దృక్పథాన్ని అందిస్తుంది. ఇది 190 కంటే కూడా ఎక్కువ దేశాలలో అందుబాటులో ఉంది, డీడీ ఇండియా భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ ప్రవాసుల మధ్య వారధిగా కూడా పనిచేస్తుంది. డీడీ భారత్ తన పదునైన విశ్లేషణ ఉ వ్యాఖ్యానం, ఆలోచనను రేకెత్తించే అభిప్రాయాలు మరియు వ్యాఖ్యలు మరియు అత్యాధునిక దృశ్య ప్రదర్శన ద్వారా భారతదేశ సంబంధిత సమస్యలపై ప్రపంచ ప్రభావశీలిగా స్థిరపడింది. తన లోతైన విశ్లేషణ మరియు పరిశోధన ఆధారంగా ప్రసిద్ధ ప్రదర్శనలలో ఒకటిగా బయో-కెస్ట్ నిలుస్తోంది. ఈ సిరీస్ కోవిడ్-19 యొక్క మూలం, వ్యాక్సిన్ అభివృద్ధి మరియు కోవిడ్‌కి సంబంధించిన ఇతర శాస్త్రీయ ఆవిష్కరణలతో వ్యవహరిస్తుంది. భారత దేశపు ఆలోచనలు, వరల్డ్ టుడే, ఇండియన్ డిప్లమసీ, డీడీ డైలాగ్, న్యూస్ నైట్ మొదలైన ఇతర కార్యక్రమాలు అధిక వీక్షకులను కలిగి ఉన్న ప్రదర్శనలు. యప్ టీవీ ద్వారా, ప్రపంచంలో ఎక్కడైనా టీవీని ఎప్పుడైనా ప్రత్యక్ష ప్రసారంగా చూడవచ్చు. యప్ టీవీ భారతీయ టీవీ ఛానెల్‌లను సులభంగా మరియు తక్కువ వ్యయంతో ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంచింది. కంటెంట్ హోస్టింగ్ ఒప్పందంపై ప్రసార భారతి సీఈవో శశి శేఖర్ వెంపటి, యప్ టీవీ వ్యవస్థాపకుడు, సీఈవో ఉదయ్ రెడ్డి సంతకాలు చేశారు. ఈ కంటెంట్ హోస్టింగ్ ఒప్పందంపై ప్రసార భారతి సీఈవో శశి శేఖర్ వెంపటి, యప్ టీవీ వ్యవస్థాపకుడు, సీఈవో ఉదయ్ రెడ్డి సంతకాలు చేశారు.

# పోలీసుల వేధింపులు తాళలేక టిడిపి కార్యకర్త ఆత్మహత్య

అమరావతి, మార్చి 8:శ్రీకాకుళం జిల్లా మందస మండలం పొత్తంగి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కోన వెంకట్ రమణ పోలీసులు వేధింపులు తాళలేక హత్యకు పాల్పడ్డాడు. టెక్కలి వైసీపీ నాయకులపై కోన వెంకటరమణ సోషల్ మీడియాలో ఆరోపణలు చేయడంతో ఇటీవల పోలీసులు వెంకట రమణ గ్రామానికి వెళ్లి వారి కుటుంబీకులకు బెదిరింపులు చేపట్టడంతో మనస్థాపానికి గురై వెంకటరమణ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి గౌతు శిరీష టిడిపి నాయకులతో కలిసి పలాస హాస్పిటల్ వద్ద పోలీసుల తీరుకు నిరసనగా ధర్నా నిర్వహించారు.

# 20 ఏళ్ల రాజకీయ జీవితంలో నేడు ఆనందంగా మాట్లాడుతున్నా: రోజా

అమరావతి, మార్చి 8: మహిళలు జై జగన్ అంటే నారావారి గుండెల్లో రీసౌండ్ రావాలి అంటూ నగరి ఎమ్మెల్యే రోజా పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ఉద్విగ్నంగా మాట్లాడారు. ఈ రాష్ట్రంలో మహిళ నేడు ఆత్మాభిమానంతో జీవిస్తోందన్నారు. సీఎం జగన్ నేడు మహిళా సాధికారతకు అవకాశం కల్పించారన్నారు. తన 20 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఈ రోజు ఆనందంగా మాట్లాడుతున్నానన్నారు. ఇంకా రోజా మాట్లాడుతూ.. "ఎందరో నాయకులు వచ్చి వెళ్ళారు. వారెవరికీ సాధ్యం కాని సాధికారత సీఎం జగన్ చేసి చూపించారు. మహిళలు గతంలో పోలీసుల దెబ్బలు తినేవారు. ఏ మహిళా సంఘం పోరాడకుండా మహిళలకు పట్టం కట్టారు. సీఎం జగన్ మహిళా సంక్షేమ మహా చక్రవర్తి సీఎం జగన్. చంద్రబాబు టీంకి జగనన్న గురించి మాట్లాడే అర్హత ఉందా? నారావారి నరకాసుర పాలన మహిళలందరూ గమనించారు. లోకేష్ ఎఫ్‌బీ, ఇన్‌స్టాలో మహిళలతో డేన్స్ లేశారు. లోకేష్ పీఏ మహిళలను హెరాస్ చేశారు. దేవినేని ఉమ తన పదవి కోసం వదినని చంపారు. బోండా ఉమ తల్లిని కొట్టాడు. టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మహిళను బూటు కాలితో తన్నాడు. 160 సీట్లతో టీడీపీ గెలుస్తుందని అచ్చన్న జోకేశాడు" అని పేర్కొన్నారు.

# కేన్సర్, క్షయ, మధుమేహం, గుండె వ్యాధి వంటి వ్యాధుల చికిత్సకు 800లకు పైగా ఔషధాలు

న్యూఢిల్లీ, మార్చి 8:జన్ ఔషధీ కేంద్రాల యజమానుల తో మరియు జన్ ఔషధీ పథకం యొక్క లబ్ధిదారుల తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ఈ రోజు న సమావేశమయ్యారు. జన్ ఔషధీ పరియోజన తాలూకు ప్రయోజనాల ను గురించి, ఇంకా జనరిక్ ఔషధాల ఉపయోగం పై చైతన్యాన్ని కలగజేయడాని కి మార్చి నెల ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తం గా జన్ ఔషధీ వారాన్ని పాటించడం జరుగుతోంది. 'జన్ ఔషధీ-జన్ ఉపయోగి' అనేది ఈ కార్యక్రమాని కి ఇతివృత్తం గా ఉంది. ఈ సందర్భం లో కేంద్ర మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ తదితరులు హాజరయ్యారు.

పట్నా కు చెందిన హిల్ దా ఏంథోనీ గారి తో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, జన్ ఔషధీ మందుల గురించి ఆమె ఏ విధం గా తెలుసుకొన్నదీ అని అడిగారు. ఔషధాల నాణ్యత ఎలా ఉంటోందని కూడా ఆయన వాకబు చేశారు. ఇంతకు ముందు 1200 రూపాయలు మొదలుకొని, 1500 రూపాయలు అవుతూ ఉండగా, ప్రస్తుతం 250 రూపాయలు నెలవారీ మందుల కు అవుతోందని ఆమె చెప్తూ, ఈ మందుల వల్ల తనకు ఎంతో లాభం కలిగిందని బదులిచ్చారు. తన చేతి లో మిగిలిన డబ్బులు సామాజిక అంశాల కోసం ఖర్చు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రధాన మంత్రి ఆమె ఆలోచన ను అభినందించి ఆమె వంటి వ్యక్తుల ద్వారా జన్ ఔషధీ పట్ల ప్రజల లో నమ్మకం వృద్ధి అవుతుందన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. మధ్యతరగతి ప్రజానీకం ఈ పథకాని కి ఒక గొప్ప ప్రచారకర్త కాగలదని ఆయన అన్నారు. వ్యాధి తాలూకు ప్రభావం అనేది సమాజం లో పేదలు, దిగువ మధ్యతరగతి, ఇంకా మధ్య తరగతి వర్గాల ఆర్థిక స్థితి ని ఏ విధం గా ప్రభావితం చేస్తుందో అనే విషయాన్ని గురించి కూడా ఆయన మాట్లాడారు. సమాజం లోని చదువుకున్న వర్గం వారు జన్ ఔషధీ ప్రయోజనాల ను గురించి వివరించాలని ఆయన పిలుపునిచ్చారు.

భువనేశ్వర్ కు చెందిన లబ్ధిదారు దివ్యాంగుడు అయిన శ్రీ సురేశ్ చంద్ర బెహ్రా తో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, జన్ ఔషధీ పరియోజన లో ఆయన కు కలిగిన అనుభవాన్ని గురించి తెలుసుకో దలచారు. శ్రీ సురేశ్ చంద్ర బెహ్రా కు అవసరమైన అన్ని మందులు జన్ ఔషధీ స్టోర్ లో దొరుకుతున్నాయా అని కూడా ప్రధాన మంత్రి అడిగారు. తాను అన్ని మందుల ను ఆ దుకాణం నుంచి అందుకొంటున్నానని, తన తల్లితండ్రుల కు కూడా ఔషధాలు అవసరపడిన కారణం గా ప్రతి నెల 2,000 రూపాయలు మొదలుకొని 2,500 రూపాయల వరకు తాను ఆదా చేస్తున్నానని శ్రీ బెహ్రా చెప్పారు. శ్రీ బెహ్రా కుటుంబం కోలుకొని మంచి ఆరోగ్యం తో ఉండాలని భగవాన్ జగన్నాథుని కి ప్రధాన మంత్రి ప్రార్థన చేశారు. దివ్యాంగుడు అయినప్పటి కీ కూడా శ్రీ బెహ్రా సాహసం తో ఈ యుద్ధం లో పోరాడుతూ ఉండటాన్ని ప్రధాన మంత్రి ప్రశంసించారు.

మైసూరు కు చెందిన బబిత రావు గారి తో ప్రధాన మంత్రి సమావేశమై, సామాజిక మాధ్యమాల ద్వారా ఆమె తన సందేశాన్ని చాటి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అదే జరిగితే మరింత ఎక్కువ మంది ఈ పథకం తాలూకు మేలు ను అందుకోగలుగుతారని ఆయన అన్నారు.

జన్ ఔషధీ ని గురించి సూరత్ కు చెందిన ఊర్వశీ నీరవ్ పటేల్ గారు మాట్లాడుతూ, ఆ పథకాన్ని ప్రచారం చేయడం లో తాను కొనసాగిస్తున్న యాత్ర ను గురించి వివరించారు. జన్ ఔషధీ కేంద్రం లో తక్కువ ఖరీదు కలిగిన శానిటరీ ప్యాడ్స్ మరింత మంది కి విరాళం గా ఇచ్చేందుకు తన కు ఏ విధం గా తోడ్పడిందీ ఆమె తెలిపారు. ఒక రాజకీయ కార్యకర్త గా ఆమె కనబరుస్తున్న సేవా భావన ను ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఇది సార్వజనిక జీవనం లో సేవ యొక్క భూమిక ను ఇనుమడింప చేస్తుంది అని ఆయన అన్నారు. పిఎమ్ ఆవాస్ యోజన, ఇంకా కరోనా కాలం లో ఉచితం గా ఆహార పదార్థాల ను అందుకొన్న లబ్ధిదారుల కు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ విషయం లో వారి లో చైతన్యాన్ని పెంచడం కోసం వారి వద్ద కు వెళ్ళాలని కూడా ఆయన సూచన చేశారు.

రాయ్ పుర్ కు చెందిన శ్రీ శైలేష్ ఖండేల్ వాల్ మాట్లాడుతూ, జన్ ఔషధీ పరియోజన తో తనకు ఏర్పడిన అనుబంధాన్ని గురించి తెలియ జేశారు. మందులు తక్కువ ధరల కు దొరుకుతూ ఉండటం, తనకు బాగుంది అని ఆయన చెప్పారు. ఇదే విషయాన్ని తాను తన దగ్గర కు వచ్చే రోగులు అందరికీ చెబుతున్నానని ఆయన తెలియ జేశారు.

జన్ ఔషధీ ని గురించి ప్రజల కు వివరించాలి అని ఇతర వైద్యుల కు ప్రధాన మంత్రి సూచించారు. సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, జన్ ఔషధీ కేంద్రాలు శరీరాని కి కావలసిన మందుల ను అమ్మే కేంద్రాలు మాత్రమే గాక, అవి మనస్సు లోని వ్యాకులత ను కూడా తగ్గిస్తాయి. అలాగే, ప్రజల కు వారి డబ్బు ను మిగిల్చి, ఊరట ను ఇచ్చే కేంద్రాలు కూడా అని అభివర్ణించారు. ఆ కోవ కు చెందిన ప్రయోజనాలు అన్ని వర్గాల ప్రజల కు లభిస్తున్నాయి, మరి అంతేకాకుండా దేశం లోని అన్ని ప్రాంతాల లో ఆ ప్రయోజనాలు సిద్ధిస్తున్నాయని చెప్తూ, ప్రధాన మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక రూపాయి విలువ కలిగిన శానిటరీ నాప్ కిన్ యొక్క సఫలత ను గురించి ఆయన వివరించారు. 21 కోట్ల శానిటరీ నాప్ కిన్స్ అమ్మకాలు జన్ ఔషధీ కేంద్రాలు దేశం అంతటా మహిళల జీవనాన్ని సులభతరం గా మార్చివేశాయి అని ఆయన అన్నారు.

ఇంతవరకు దేశం లో 8,500 లకు పైగా జన్ ఔషధీ కేంద్రాల ను తెరవడం జరిగింది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ కేంద్రాలు సామాన్య మానవుని కి పరిష్కార కేంద్రాలు గా మారుతున్నాయని, అవి కేవలం ప్రభుత్వం దుకాణం గా మిగలడం లేదని చెప్పారు. కేన్సర్, క్షయ, మధుమేహం, గుండె జబ్బు వంటి వ్యాధుల చికిత్స కు అవసరమైన 800 లకు పైగా ఔషధాల ధరల ను ప్రభుత్వం అదుపు చేసింది అని కూడా ఆయన అన్నారు. స్టంట్ లు వేసేందుకు అవుతున్న ఖర్చు, మరి అదే విధం గా మోకాలి కీలు మార్పిడి లకు అవుతున్న ఖర్చు.. ఈ రెంటిని కూడా నియంత్రణ లో ఉంచేందుకు ప్రభుత్వం తగిన చర్యల ను తీసుకొందని ఆయన అన్నారు. చికిత్స తాలూకు ఖర్చు ను పౌరుల కు అందుబాటు ధర లో ఉంచేందుకు సంబంధించిన గణాంకాల ను గురించి ఆయన తెలియ జేశారు. 50 కోట్ల కు పైగా ప్రజలు ఆయుష్మాన్ భారత్ యోజన పరిధి లోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. మూడు కోట్ల మంది కి పైగా ఈ పథకం నుంచి లబ్ధి ని పొందారు. దీనితో పేదలు, మధ్య తరగతి ప్రజలు మూడు కోట్ల కు పైగా ప్రయోజనాన్ని అందుకోవడం జరిగింది. తద్వారా 70 వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయి. పిఎమ్ నేషనల్ డాయాలిసిస్ కార్యక్రమం 550 కోట్ల రూపాయల మేరకు ఆదా చేసింది. మోకాలి కీలు మార్పిడి మరియు మందుల ధరల నియంత్రణ ల ఫలితం గా 13 వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయి అని ఆయన తెలిపారు.

కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం మరొక ప్రధానమైన నిర్ణయాన్ని తీసుకొందని, ఈ నిర్ణయం పేదలు మరియు మధ్యతరగతి కి చెందిన బాలల కు ప్రయోజనకరం అవుతుందని ప్రధాన మంత్రి తెలిపారు. "ప్రైవేటు వైద్య కళాశాల లలో ఉన్న సీట్ల లో సగం సీట్ లకు ప్రభుత్వ వైద్య కళాశాల లతో సమానం గా రుసుము ను తీసుకోవాలి అని మేము నిర్ణయించాము" అని ఆయన చెప్పారు.

# పశ్చిమ బెంగాల్ ఆరోగ్య రంగంలో ఎయిమ్స్ కల్యాణి కీలకాంగ్స్ ఉంటుంది .. డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్

న్యూఢిల్లీ, మార్చి 8:ఎయిమ్స్ కల్యాణిలో ఈ రోజు 2021 ఎంబీబీస్ బ్యాచ్ ప్రారంభమయ్యింది. వర్చువల్ విధానంలో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో మూడవ అకడమిక్ సెషన్ ప్రారంభం కావడం పట్ల డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ హర్షం వ్యక్తం చేశారు. 125 మందితో బ్యాచ్ ప్రారంభమయ్యింది. విద్యార్థులు, సంస్థ సిబ్బందిని మంత్రి అభినందించారు.

ప్రజలకు మెరుగైన ఆరోగ్య, ఆధునిక వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకుని రావాలన్న లక్ష్యంతో ప్రతి రాష్ట్రంలో ఎయిమ్స్ ను నెలకొల్పాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిర్ణయించారని డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు. ప్రధానమంత్రి తీసుకున్న చొరవతో దేశంలో 22 ఎయిమ్స్ సంస్థలను ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు అయ్యాయని మంత్రి వివరించారు. కొత్తగా ప్రారంభించిన ఎయిమ్స్ లో అధునాతన వైద్య సేవలను ప్రజలకు అందుబాలోకి తీసుకుని వచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేదలకు ఉచితంగా ఆధునిక వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు.

' ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చే దేశాల భవిషత్ ఉజ్వలంగా ఉంటుందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దృఢంగా విశ్వసిస్తున్నారు. ప్రధానమంత్రి లక్ష్యంలో భాగంగా ఎయిమ్స్ కల్యాణి ఏర్పాటు అయ్యింది. 1,754 కోట్ల రూపాయల పెట్టుబడితో ఎయిమ్స్ కల్యాణి ని అభివృద్ధి చేయడం జరుగుతుంది. 179.82 ఎకరాల విస్తీర్ణంలో సంస్థ వస్తుంది. మూడు ప్రధాన లక్ష్యాలతో ఎయిమ్స్ పనిచేస్తుంది. వివిధ వైద్య అంశాలపై విద్య, బయో మెడికల్ రంగంలో పరిశోధన, అత్యున్నత స్థాయి వైద్య సేవలను అందించేందుకు ఎయిమ్స్ కృషి చేస్తుంది. పశ్చిమ బెంగాల్ వైద్య, ఆరోగ్య రంగాలలో ఎయిమ్స్ కల్యాణి ఉన్నత ప్రమాణాలను నెల్కొల్పుతుందని నేను నమ్ముతున్నాను. అత్యున్నత ప్రమాణాలు కలిగిన వైద్య సంస్థగా ఎయిమ్స్ కల్యాణి అభివృద్ధి సాధిస్తుంది' అని కేంద్ర మంత్రి అన్నారు.

2001 నీట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఎయిమ్స్ కల్యాణి లో ఎంబీబీఎస్ లో చేరిన విద్యార్థులను మంత్రి అభినందించారు. తమ పిల్లలను మానవతావాదులుగా మార్చాలన్న లక్ష్యంతో మానవ సేవా స్ఫూర్తిని నింపిన భావి భారత వైద్యుల తల్లిదండ్రులను కూడా ఆమె అభినందించారు. ఎయిమ్స్ కల్యాణి సంస్థ లక్ష్యాల మేరకు పనిచేసేలా చూసేందుకు సహకరించాలని ఆమె ప్రతి ఒక్కరిని కోరారు. బెంగాల్ ప్రజలకు ఆధునిక వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎయిమ్స్ కల్యాణి లక్ష్య సాధనకు అన్ని వర్గాలు సహకరించాలని కోరారు. ఆధునిక వైద్య సౌకర్యాలు అట్టడుగు స్థాయి ప్రజలకు చేరేలా చూడడం రతి ఒక్కరి భాద్యత అని మంత్రి స్పష్టం చేశారు. ఢిల్లీలోని ఎయిమ్స్ మాజీ రీసెర్చ్ డీన్ కల్యాణి, ఎయిమ్స్ అధ్యక్షురాలు డాక్టర్ చిత్ర సర్కార్, ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రామ్‌జీ సింగ్, ఇతర సీనియర్ ప్రొఫెసర్లు, అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల కుటుంబ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

# చేపల ట్రక్కు బోల్తా - ఎగబడిన జనం -లారీ డ్రైవర్‌కి స్వల్ప గాయాలు

న్యూఢిల్లీ, మార్చి 8:చేపల ట్రక్కు బోల్తా పడింది. దాంతో చేపలను తీసుకువెళ్లేందుకు జనం ఎగబడ్డారు. ఈ సంఘటన జార్ఖండ్‌లోని రామ్‌గఢ్ జిల్లాలో చోటు చేసుకుంది. సామాన్యుల నుంచి పోలీసుల వరకు అందరూ రోడ్డుపై పడిన చేపలు ఏరుకుని అక్కడి నుంచి పరారయ్యారు. వాస్తవానికి, రాంచీ-పాట్నా హైవేపై హజారీబాగ్ వైపు వెళ్తున్న చేపలను అదుపు చేయని ట్రక్కు హైవేపై బోల్తా పడింది. లారీ బోల్తా పడడంతో అందులో చేపలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. హైవేపై బాటసారులు కూడా తమ వాహనాన్ని ఆపి చేపలను తీసుకుని అక్కడి నుంచి ముందుకు కదిలారు. పోలీసుల సమక్షంలోనే రోడ్డుపై పడిన చేపలను జనం ఎరుకుని వెళ్ళడం విశేషం. గ్రామ ప్రజలు చేపలను దోచుకోకుండా పోలీసులు కొద్దిపాటి బలప్రయోగం కూడా చేయవలసి వచ్చింది. ఈ రోడ్డు ప్రమాదంలో ఎలాంటి న

# నెల్లూరు సంగం బ్యారేజ్‌కు దివంగత మంత్రి 'గౌతమ్ రెడ్డి' పేరు- సీఎం జగన్

నెల్లూరు, మార్చి 8: నెల్లూరు సంగం బ్యారేజ్ కు దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి పేరు పెడతామని సీఎం జగన్ తెలిపారు. ఈ మేరకు జగన్ అసెంబ్లీలో ఈ ప్రకటన చేశారు. గౌతమ్ రెడ్డి మృతి రాష్ట్రానికి తీరని లోటన్నారు. గౌతమ్ రెడ్డితో నాకున్న స్నేహం మరిచిపోలేనిదన్నారు జగన్. కాంగ్రెస్ విభేధించి బయటకు వచ్చాను ..ఈ స్థాయిలో ఉంటానని అప్పుడు నేనూ ఊహించలేదు..కానీ అప్పుడు నాతో ఉన్న అతికొద్ద మందిలో గౌతమ్ ఒకరి గుర్తు చేసుకున్నారు సీఎం జగన్. కేబినెట్ లో ఆరు శాఖలకు ప్రాతినిధ్యం వహించారని తెలిపారు.ఈ మేరకు అన్ని శాఖలను సమర్థవంతంగా నిర్వహించారని జగన్ చెప్పారు.

# మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే ముఠాగోపాల్

హైదరాబాద్, మార్చి 8: మహిళా సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని తెలిపారు.

గాంధీనగర్ డివిజన్‌లో అశోక్‌నగర్ విక్టోరియా కేఫ్ లైన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా బంధు కార్యక్రమంలో భాగంగా సోమవారం పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, యువజన విభాగం రాష్ట్ర నాయకుము ముఠా జయసింహ, సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, మాచర్ల పద్మజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2కోట్ల విలువైన నకిలీ సిగరెట్ల స్వాధీనం

హైదరాబాద్, మార్చి 8:హైదరాబాద్ నగరంలోని గోదాముల్లో రూ.2కోట్ల విలువైన నకిలీ సిగరెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అబిడ్స్ పరిధిలోని ట్రూప్ బజార్‌లోని గోదాముల్లో దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. గోదాముల్లో భారీగా నకిలీ సిగరెట్లు నిల్వ చేసినట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో మంగళవారం పోలీసులు తనిఖీలు నిర్వహించి, రూ. 2 కోట్ల విలువైన నకిలీ సిగరెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ గోదాముల్లో నకిలీ సిగరెట్లను నిల్వ చేసిన వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

# గుండె లోపాలున్న వారిలో కొవిడ్-19 తీవ్రత ముప్పు అధికం : తాజా అధ్యయనం

న్యూయార్క్, మార్చి 8:: గుండె జబ్బులతో బాధపడేవారు కొవిడ్-19 బారినపడి ఆస్పత్రిలో చేరితే వారు తీవ్ర అస్వస్థతకు లోనయ్యే ముప్పు అధికమని తాజా అధ్యయనం స్పష్టం చేసింది. గుండె లోపాలు లేని వారితో పోలిస్తే వీరికి కొవిడ్-19 తీవ్రత అధికంగా ఉండటం, మరణించే ముప్పు అధికమని అధ్యయనం వెల్లడించింది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్ సర్క్యులేషన్‌లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి.

గుండె లోపాలు కలిగిన వారికి కొవిడ్-19 సోకితే వారికి ఐసీయూలో చికిత్స కానీ వెంటిలేటర్ అవసరం కానీ ఏర్పడే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. గుండె జబ్బులు, ఇతర అనారోగ్యాలు, 50 ఏండ్ల వయసు పైబడిన పురుషులకు కొవిడ్-19తో ముప్పు అధికమని తెలిపింది. పుట్టుకతోనే గుండె లోపాలున్న వారు ప్రపంచవ్యాప్తంగా ప్రతి లక్ష మందిలో 157 మంది ఉంటారని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ వెల్లడించిన గుండె జబ్బులు, స్ట్రోక్ గణాంకాలు -2022 నివేదిక స్పష్టం చేసింది.మార్చి 2020 నుంచి జనవరి 2021 వరకూ ఆస్పత్రుల్లో చేరిన కొవిడ్-19 రోగుల వివరాలను పరిశోధకులు పరిశీలించారు. గుండె లోపాలు కలిగిన, గుండె లోపాలు లేని రోగులు ఇవే ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. వయసు, లింగం, జాతి, ఆరోగ్య బీమా రకాలు, గుండె జబ్బులు, పల్మనరీ హైపర్ టెన్షన్, డౌన్ సిండ్రోమ్, మధుమేహం, స్థూలకాయం వంటి అధిక ముప్పు కారకాల ఆధారంగా అధ్యయనం చేపట్టారు.

# తెలంగాణపై పిటిషన్ వేయాలని ఏపీ సర్కార్ నిర్ణయం

అమరావతి, మార్చి 8:విభజనలో జాప్యంపై ఏపీ ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేస్తుంది. తెలుగు అకాడమీ విభజనపై మరోసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. గతంలో తెలుగు అకాడమీని విభజించాలని కోర్టు ఆదేశించినా పట్టించుకోవడం లేదని ఏపీ ప్రభుత్వం వాదిస్తుంది. గత ఏడాది సెప్టెంబరు 14వ తేదీనే తెలుగు అకాడమీని విభజించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే తెలుగు అకాడమీలో రూ.65 కోట్ల కుంభకోణం జరగడంతో విభజన ప్రక్రియ నిలిచిపోయింది. సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా తెలంగాణ ప్రభుతం బేఖాతరు చేస్తుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వంపై కోర్టు ధిక్కరణ పిటిషన్ వేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.

# ప్రైవేటు వైద్య కళాశాలలలో సగం సీట్లకు ప్రభుత్వ వైద్య కళాశాలలతో సమానంగా రుసుము ఉండాలని మేం నిర్ణయించాం

అమరావతి, మార్చి 8:జన్ ఔషధి కేంద్రాల యజమానుల తో మరియు జన్ ఔషధి పథకం లబ్దిదారుల తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా సమావేశమయ్యారు. జన్ ఔషధి పరియోజన తాలూకు ప్రయోజనాల ను గురించి, ఇంకా జెనెరిక్ ఔషధాల వాడకం గురించి చైతన్యాన్ని కలగజేయడాని కి జన్ ఔషధి వారాన్ని మార్చి నెల ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తం గా పాటించడం జరుగుతోంది. 'జన్ ఔషధి-జన్ ఉపయోగి' అనేది ఈ కార్యక్రమాని కి ఇతివృత్తం గా ఉంది. ఈ సందర్భం లో పాలుపంచుకొన్న వారి లో కేంద్ర మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవియా తదితరులు ఉన్నారు.

పట్ నా కు చెందిన హిల్డా ఎంథని గారి తో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, జన్ ఔషధి మందుల గురించి ఆమె ఎలా తెలుసుకొన్నారో అడిగారు. ఔషధాల నాణ్యత ఎలా ఉంటోంది? అంటూ ఆయన వాకబు చేశారు. ఇంతకు ముందు నెలవారి మందుల కు 1200 రూపాయలు మొదలుకొని 1500 రూపాయల వరకు అవుతూ ఉండగా ఇప్పుడు 250 రూపాయలు అవుతోందని ఆమె చెప్తూ, ఈ మందుల వల్ల తనకు ఎంతో లాభం కలిగింది అంటూ జవాబిచ్చారు. తన చేతి లో మిగిలిన డబ్బులు సామాజిక అంశాల కోసం ఖర్చు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఆమె భావన ను ప్రధాన మంత్రి అభినందించి, ఆమె వంటి వ్యక్తుల ద్వారా జన్ ఔషధి పట్ల ప్రజల లో నమ్మకం వృద్ధి అవుతుందన్న ఆశ ను వ్యక్తం చేశారు. మధ్యతరగతి ప్రజానీకం ఈ పథకాని కి ఒక గొప్ప ప్రచారకర్త కాగలరని ఆయన అన్నారు. వ్యాధి తాలూకు ప్రభావం అనేది సమాజం లో పేదలు, దిగువ మధ్యతరగతి, ఇంకా మధ్య తరగతి వర్గాల ఆర్థిక స్థితి ని ఏ విధం గా ప్రభావితం చేస్తుందనే విషయాన్ని గురించి కూడా ఆయన మాట్లాడారు. సంఘం లో చదువుకున్న వారు జన్ ఔషధి ప్రయోజనాల ను గురించి వివరించవలసిలందంటూ ఆయన పిలుపునిచ్చారు

భువనేశ్వర్ కు చెందిన లబ్ధిదారు దివ్యాంగుడు శ్రీ సురేశ్ చంద్ర బెహరా తో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, జన్ ఔషధి పరియోజన లో శ్రీ సురేశ్ చంద్ర బెహరా కు కలిగిన అనుభవాన్ని గురించి తెలుసుకో దలచారు. మీకు అవసరమైన అన్ని మందులు జన్ ఔషధి స్టోర్ లో దొరుకుతున్నాయా అని కూడా ప్రధాన మంత్రి అడిగారు. ఆ దుకాణం నుంచి అన్ని మందుల ను తాను అందుకొంటున్నట్లు, తన తల్లితండ్రుల కు కూడా ఔషధాలు అవసరపడిన కారణం గా ప్రతి నెల 2,000 రూపాయలు మొదలుకొని 2,500 రూపాయల వరకు తాను ఆదా చేస్తున్నట్లు శ్రీ బెహరా చెప్పారు. శ్రీ బెహరా కుటుంబం కోలుకొని మంచి ఆరోగ్యం తో ఉండాలని భగవాన్ జగన్నాథుడి ని ప్రధాన మంత్రి ప్రార్థించారు. దివ్యాంగుడు అయిన శ్రీ బెహరా సాహసించి యుద్ధం లో పోరాడుతూ ఉండడాన్ని ప్రధాన మంత్రి ప్రశంసించారు.

మైసూరు కు చెందిన బబిత రావు గారి తో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల ద్వారా ఆమె ను ప్రచారం చేయవలసిందంటూ విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే ఈ పథకం నుంచి ప్రయోజనాన్ని మరింత ఎక్కువ మంది అందుకోగలుగుతారని ఆయన అన్నారు.

సూరత్ కు చెందిన ఊర్వశి నీరవ్ పటేల్ గారు జన్ ఔషధి ని గురించి మాట్లాడుతూ, ఆ పథకాన్ని ప్రచారం చేయడం లో తన పాత్ర ను గురించి వివరించారు. తక్కువ ఖరీదు కలిగిన శానిటరీ ప్యాడ్స్ ను మరింత మంది కి విరాళం గా ఇచ్చేందుకు జన్ ఔషధి కేంద్రం తన కు ఏ విధం గా తోడ్పడిందీ ఆమె వెల్లడించారు. ఒక రాజకీయ కార్యకర్త గా ఆమె కనబరుస్తున్న సేవా భావన ను ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఇది సార్వజనిక జీవనం లో సేవ తాలూకు భూమిక ను ఇనుమడింప చేస్తుంది అని ఆయన అన్నారు. వ్యక్తిగత ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన ను పెంచడం కోసం పిఎమ్ ఆవాస్ యోజన లబ్ధిదారుల ను, ఇంకా కరోనా కాలం లో ఉచితం గా ఆహార పదార్థాల ను అందుకొన్న లబ్ధిదారుల ను కలవాలి అని కూడా ఆయన సూచన చేశారు.

రాయ్ పుర్ కు చెందిన శ్రీ శైలేశ్ ఖండేల్ వాల్ మాట్లాడుతూ, జన్ ఔషధి పరియోజన తో తనకు ఏర్పడిన అనుబంధాన్ని గురించి తెలిపారు. మందులు తక్కువ ధరల కు దొరుకుతూ ఉండటం తనకు బాగుందని ఆయన అన్నారు. ఇతర వైద్యులు సైతం జన్ ఔషధి ని గురించి ప్రజల లో ప్రచారం చేయాలి అని ప్రధాన మంత్రి కోరారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, జన్ ఔషధి కేంద్రాలు శరీరాని కి కావలసిన మందుల ను అమ్మే కేంద్రాలు మాత్రమే కాదు, అవి మనస్సు లోని వ్యాకులత ను కూడా తగ్గిస్తాయి. అలాగే, అవి ప్రజల కు వారి డబ్బు ను మిగిల్చి, ఊరట ను ఇచ్చే కేంద్రాలు కూడాను అని ప్రధాన మంత్రి అభివర్ణించారు. ఆ కోవ కు చెందిన ప్రయోజనాలు అన్ని వర్గాల ప్రజల కు లభిస్తున్నాయి, అంతేకాక దేశం లోని అన్ని ప్రాంతాల లో ఆ ప్రయోజనాలు సిద్ధిస్తున్నాయి అని ప్రధాన మంత్రి చెప్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక రూపాయి కి లభించే శానిటరీ నాప్ కిన్ సఫలం కావడాన్ని గురించి కూడా ఆయన వివరించారు. 21 కోట్ల శానిటరీ నాప్ కిన్స్ అమ్ముడయ్యాయి అంటే దేశం అంతటా మహిళల జీవనాన్ని సులభతరం గా జన్ ఔషధి కేంద్రాలు మార్చివేశాయి అన్నమాటే అని ఆయన అన్నారు.

దేశం లో 8,500కు పైగా జన్ ఔషధి కేంద్రాల ను ఇంతవరకు తెరవడమైంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ కేంద్రాలు కేవలం ప్రభుత్వం దుకాణం గా మిగలడం లేదని, అవి సామాన్య మానవుని కి పరిష్కార కేంద్రాలు గా మారుతున్నాయని ఆయన అన్నారు. కేన్సర్, క్షయ, మధుమేహం, గుండె జబ్బు వంటి వ్యాధుల చికిత్స కు అవసరమైన 800 కు పైగా ఔషధాల ధరల ను ప్రభుత్వం అదుపులోకి తెచ్చింది అని కూడా ఆయన అన్నారు. స్టంట్ లు వేసేందుకు అవుతున్న ఖర్చు, మరి మోకాలి కీలు మార్పిడి కి అవుతున్న ఖర్చు.. ఈ రెంటి ని కూడా నియంత్రణ లో ఉంచేందుకు ప్రభుత్వం తగిన చర్యల ను తీసుకొందని ఆయన అన్నారు. చికిత్స తాలూకు ఖర్చు ను పౌరుల కు అందుబాటు ధర లో ఉంచేందుకు సంబంధించిన గణాంకాల ను గురించి ఆయన తెలియజేశారు. 50 కోట్ల మందికి పైగా ప్రజలు ఆయుష్మాన్ భారత్ యోజన పరిధి లోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. 3 కోట్ల మంది కి పైగా ఈ పథకం నుంచి లబ్ధి ని పొందారు. దీనితో పేదలకు, మధ్య తరగతి ప్రజలకు 70,000 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయి. పిఎమ్ నేషనల్ డాయాలిసిస్ కార్యక్రమం 550 కోట్ల రూపాయల మేరకు ఆదా చేసింది. మోకాలి కీలు మార్పిడి మరియు మందుల ధరల నియంత్రణ ల ఫలితం గా 13 వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయి అని ఆయన తెలిపారు.

కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం మరొక ప్రధానమైన నిర్ణయాన్ని తీసుకొంది, ఈ నిర్ణయం పేదల మరియు మధ్యతరగతి ప్రజల బాలల కు ప్రయోజనకరం గా ఉంటుంది అని ప్రధాన మంత్రి తెలిపారు. "ప్రైవేటు వైద్య కళాశాల లలో ఉన్న సీట్ల లో సగం సీట్లకు ప్రభుత్వ వైద్య కళాశాల లతో సమానం గా రుసుము ఉండాలని మేం నిర్ణయించాం" అని ఆయన చెప్పారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, మార్చి 8:అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు రెండవ రోజు ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. టీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గంలో ఆరు వార్డులలో టీఆర్ఎస్ శ్రేణులు మహిళా దినోత్సవ వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

నిత్యం ప్రజాహితం కోసం పని చేస్తున్న ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, పారిశుధ్య కార్మికులు, అంగన్‌వాడి టీచర్‌లను ఘనంగా సత్కరించి చీరెలు పంపిణీ చేశారు. ముషీరాబాద్ డివిజన్ రాంనగర్ రామాలయం వీధిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని పారిశుధ్య కార్మికులకు చీరెలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ముఠా జయసింహ, ముషీరాబాద్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాడబోయిన నర్సింగ్‌ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్, టీ.సోమసుందర్, సాంబశివరావు, లక్ష్మీణ్ గౌడ్, రజినీ, గోవింద్, మాధవ్, శ్రీధర్‌చారి, శివముదిరాజ్‌లు పాల్గొన్నారు.

అదేవిధంగా అడిక్‌మెట్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ బి.హేమలతారెడ్డి, టీఆర్ఎస్ యూత్ విభాగం నేత ముఠా జయసింహలు ఆశావర్కర్స్?, ఎఎన్ఎంలను ఘనంగా సత్కరించి చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.సురేందర్, అనురాధ, ప్రసన్న, ఖదీర్‌లు పాల్గొన్నారు.

రాంనగర్ ఈ సేవా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద టీఆర్ఎస్ సీనియర్ నాయకులు నేత శ్రీనివాస్, సయ్యద్ అస్లాంలు మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, టక్కర్, శ్రీనివాస్, అహ్మద్, ప్రశాంత్, వెంకటేశ్వర్ రావు, సుబ్బారావు, మున్నులు పాల్గొన్నారు.

# దళితబంధుతో ఆర్థికంగా ఎదుగాలి- స్పీకర్ పోచారం

నిజామాబాద్, మార్చి 8:: సొంతంగా నచ్చిన, మెచ్చిన పని చేసుకుని దళితులు ఆర్థికంగా, సామాజికంగా, కుటుంబం పరంగా బాగుపడాలి అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నది. దీనిని సద్వినియోగం చేసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మంగళవారం బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన దళిత బంధు పథకంపై బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ..ఈ పథకంలో మొదటి విడతగా ప్రతి నియోజకవర్గంలో 100 మందికి దళితబంధును ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పథకం కింద అందించే పది లక్షల రూపాయల నగదు పూర్తిగా 100 శాతం సబ్సిడీ. లబ్దిదారులు రూపాయి కూడా తిరిగి చెల్లించాల్సిన పని లేదన్నారు.ఇచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆఅఃఃః

## 'మన ఊరు-మన బడి'ని ప్రారంభించిన సీఎం కేసీఆర్

వనపర్తి, మార్చి 8:: ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం వనపర్తి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభంతో పాటు శంకుస్థాపన చేయనున్నారు. వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 'మన ఊరు-మన బడి'ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని పటిష్టం చేసే కార్యక్రమానికి వనపర్తి వేదికగా శ్రీకారం చుట్టామన్నారు. సర్కార్ బడుల్లో అన్ని వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో తెలంగాణ దూసుకెళ్తోందన్నారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవన్నారు. పొరుగు రాష్ట్రాల కంటే తెలంగాణ తలసరి ఆదాయం అధికంగా ఉందన్నారు. వనపర్తి జిల్లా అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు ఇచ్చారు.

కాగా వనపర్తి జిల్లాలో సీఎం కేసీఆర్ మంగళవారం పర్యటన నేపథ్యంలో వనపర్తి పట్టణం గులాబీమయమైంది. టీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి మొదటిసారి జిల్లాలోకు రావడంతో టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. జిల్లాకు భారీగా నిధులు ఇస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

## వాహనదారులకు పోలీసుల బంపర్ ఆఫర్.. టౌన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్

**-పెండింగ్ చల్లాన్స్ చెల్లించి డిస్కౌంట్ పొందండి**

రాజన్న సిరిసిల్ల, మార్చి 8 (నేటినిజం ప్రతినిధి):మార్చి 1వ తేదీ నుంచి 31వ తేదీ మధ్యలో పెండింగ్ లో ఉన్న చలాన్లను చెల్లిస్తే పోలీస్ శాఖ రాయితీ ఇవ్వనున్నది. టూ వీలర్ వాహనదారులు పెండింగ్ చలాన్‌లో 25 శాతం చెల్లిస్తే సరిపోతుందని చెప్పారు అంటే మిగతా 75 శాతాన్ని అధికారులు మాఫీ చేయబోతున్నారన్న మాట. కార్ల యజమానులు 50 శాతం, ఆర్టీసీ బస్సులు 30 శాతం చెల్లిస్తే చాలని తెలంగాణా పోలీస్ శాఖ తెలియజేసింది అని చల్లాన్స్ పెండింగ్ వున్న ప్రతీ వాహన దారులు త్వరగా చలాన్ చెల్లించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ రాయితీ ప్రకటించిన తేదీలు దాటిన తర్వాత పూర్తి చలాన్ కట్టవలసి ఉంటుంది కాబట్టి ఇట్టి అవకాశం ని సద్వినియోగం చేసుకొని రాయితీ పొందాలని ఇన్స్పెక్టర్ వెంకటేష్ వాహనదారులకు సూచించారు.

## అంబేద్కర్ విగ్రహం ఎదుట నోటికి నల్లగుడ్డలతో కాంగ్రెస్ శ్రేణులు నిరసన

రాజన్న సిరిసిల్ల, మార్చి 8 (నేటినిజం ప్రతినిధి):తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ సిఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క ని అసెంబ్లీ సాక్షిగా అవమానించినందుకు టి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు వేములవాడనియోజకవర్గ ఇంచార్జ్ ఆది శ్రీనివాస్ ఆ దేశాలతో వేములవాడ పట్టణం గుడి దగ్గర రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ముందు నల్ల గుడ్డలు కట్టుకుని పట్టణ కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం లేకుండా బడ్జెట్ పై ప్రధాన ప్రతిపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క కు మైక్ ఇవ్వకుండా 40 నిమిషాలు పాటు నిండు అసెంబ్లీలో నిలబెట్టడం సిగ్గుచేటని అన్నారు.అసెంబ్లీ స్పీకర్ అసెంబ్లీని సజావుగా నడపాలని రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని ప్రజల సమస్యలపై ప్రతిపక్ష పార్టీలకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు బడ్జెట్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం రోజు ప్రతిపక్ష పార్టీలు గొంతు నొక్కే విధంగా చేస్తుందని అని అన్నారు. చట్టబద్ధంగా ఎన్నికైన ప్రతిపక్ష శాసన సభ్యుల హక్కులను కేసీఆర్ ప్రభుత్వం కాలరాస్తోందని ఆయన దుయ్యబట్టారు ఇక ముందు ఇలాంటి జరుగుతే పెద్ద ఎత్తున కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమ చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులుకాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్, నాగుల విష్ణు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పాత సత్య లక్ష్మి, కూరగాయల కొమురయ్య, మోడిగే చంద్రశేఖర్, బొడ్డు రాములు, కనికరపు రాకేష్, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, అరుణ్ తేజ చారి, నాగుల విష్ణు, బొజ్జ భారతి, నాగుల రాము గౌడ్, ఖమ్మం గణేష్, దాడి మల్లేశం, అయ్యోరుపల్లి మల్లేశం, రాగిరి నాగరాజు, కూర దేవయ్య, నక్క భూమయ్య, గడ్డం రేణుక, తదితరులు ఉన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానం

**-మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

రాజన్న సిరిసిల్ల, మార్చి 8 (నేటినిజం ప్రతినిధి):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడఅర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వేములవాడ ఎంపీపీ అర్బన్ బూర వజ్రమ్మ ను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాన్లు జెడ్పిటిసి మ్యాకల రవి , తహసీల్దార్ తహసీల్దార్ , ఎంపీడీవో కృష్ణ ఆనంద్ మునీందర్,మహిళా ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## రష్యాను, రష్యన్లను గౌరవించాలి : ఫ్రెంచ్ అధ్యక్షుడు

పారిస్ , మార్చి 8: ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను గౌరవించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రన్ పిలుపునిచ్చారు. రష్యా భాగస్వామ్యం లేకపోతే శాశ్వత శాంతి సాధ్యం కాదని, అందువల్ల రష్యాను, ఆ దేశ ప్రజలను గౌరవించాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా దేశాలు రష్యాతో దూరం పాటిస్తుండగా, ఆ దేశాధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్‌తో మాట్లాడటానికి తలుపులు తెరచి ఉంచిన దేశాధినేతల్లో మేక్రన్ ఒకరు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ఫిబ్రవరి 24న ప్రారంభమైనప్పటి నుంచి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రన్ నాలుగుసార్లు పుతిన్‌తో మాట్లాడారు. గత నెలలో మొత్తం మీద వీరిద్దరూ 11 సార్లు మాట్లాడుకున్నారు. యుద్ధాన్ని ఆపేందుకు చేసిన దౌత్య యత్నాలు విఫలమైనప్పటికీ మేక్రన్ ఆశావాదాన్ని వీడలేదు.

యూరోపియన్ యూనియన్‌కు అధ్యక్ష స్థానంలో ప్రస్తుతం ఫ్రాన్స్ ఉంది. రొటేషన్ పద్ధతిలో ఒక్కొక్క దేశానికి ఒక్కొక్కసారి ఈ పదవి లభిస్తుంది. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నఫ్తలి బెన్నెట్ కూడా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నారు. శనివారం అనూహ్యంగా బెన్నెట్ మాస్కోలో పుతిన్‌ను కలిశారు. ఆదివారం పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అట్లాంటిక్ కౌన్సిల్‌లో యూరోప్ సీనియర్ డైరెక్టర్, ఎమ్మాన్యుయేల్ మేక్రన్ నేతృత్వంలోని పార్టీ సభ్యుడు బెంజమిన్ హద్దాద్ మాట్లాడుతూ, ప్రస్తుత ఉద్రిక్తతలను తగ్గించాలని పుతిన్ కోరుకుంటే, ఈ సంక్షోభానికి తెరదించాలని అనుకుంటే, పాశ్చాత్య దేశాలకు దౌత్య మార్గాలను తెరచి ఉంచడం కోసం మేక్రన్ ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

# తెలంగాణలో ఆడపిల్ల పుడితే అదృష్టలక్ష్మి పుట్టినట్టే

హైదరాబాద్, మార్చి 8:తెలంగాణలో ఆడపిల్ల పుడితే అదృష్ట లక్ష్మి పుట్టిందని, సంబరపడే రోజులు వచ్చాయని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పటాన్ చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వమే ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తూ మేనమామగా సీఎం కేసీఆర్ మారారని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు దేశంలో మరే రాష్ట్రం కూడా అమలు చేయడం లేదన్నారు.

మహిళా సాధికారత కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు.

కుల మత తారతమ్యం లేకుండా 9 వేల కోట్లతో కళ్యాణ లక్ష్మి పథకంని తీసుకువచ్చి 10 లక్షల మంది ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో గణనీయంగా మాతాశిశు మరణాల సంఖ్య తగ్గిందన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య కూడా పెరిగింది అన్నారు. అప్పుడే పుట్టిన శిశువుల కోసం ఇప్పటివరకు 11 లక్షల కేసీఆర్ కిట్లు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే వివరించారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, భరోసా కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారన్నారు.

ఔత్సాహిక మహిళ పారిశ్రామికవేత్తల కోసం వి హబ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పటాన్చెరులో నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో 350 పడకల ఆస్పత్రికి నిధులు కేటాయించడం ని గుర్తు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

మహిళా దినోత్సవ కానుక గా ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళా యూనివర్సిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అందుకోసం బడ్జెట్ లో 100 కోట్లు కేటాయించారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రత్యేక ఆదరణ లభిస్తోందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి లోకి తీసుకు వెళు_న్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృషిని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కరాటే విన్యాసాలను మంత్రి కేటీఆర్ తిలకించారు.

## వారు నిన్న కూలీలు, నేడు వాహన యజమానులు : మంత్రి కొప్పుల

కరీంనగర్ , మార్చి 8: (నేటినిజం ప్రతినిధి): దేశంలోనే దళిత బంధు పథకం గొప్పదని, నిన్న కూలీలు, డ్రైవర్లుగా పనిచేసిన వారు నేడు వాహనాలకు యజమానులుగా మారడం గొప్ప విషయమని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియం వద్ద హుజురాబాద్ నియోజకవర్గ దళితబంధు లబ్ధిదారులకు 202 యూనిట్లను మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, ఎంపీ వెంకటేష్ నేత, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులతో కలసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. దళిత కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకంతో దళితులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు కేసీఆర్ చేసిన సంకల్పం నేడు సాకారమవుతుందని తెలిపారు. దళిత బంధు పథకం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. టీఆర్ఎస్ పార్టీ 2001లో ఆవిర్భవించినప్పుడు ఉద్యమ పార్టీగా ఉన్నదని అన్నారు. 2002లో టీఆర్ఎస్ పార్టీ దళిత పాలసీని ప్రకటించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత జాతి అభివృద్ధికి నాంది పలికిందని అన్నారు.

ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా సంక్షేమ పథకాలు ఆగవని స్పష్టం చేశారు.

బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. మంత్రులుగా తాము లబ్ధిదారులకు యూనిట్లను పంపిణీ చేసే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, హుజురాబాద్ నియోజకవర్గ టీఆర్ఎస్ నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, సూడా చైర్మన్ జీవి రామకృష్ణా రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, ఎన్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్, ఈ.డి. సురేష్, ఉప రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, ఎంపీఐ మహ్మద్ సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే మహిళాభ్యున్నతికి, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసిన రాష్ట్రం తెలంగాణా, ముఖ్యమంత్రి కే.సీ.ఆర్!

**ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు**

రాజన్న సిరిసిల్ల, మార్చి 8 (నేటినిజం ప్రతినిధి):దేశంలోనే మహిళా అభ్యున్నతికి అభివృద్ధి సంక్షేమ పథకాల కు పెద్ద పీట వేసిన రాష్ట్ర తెలంగాణ ముఖ్య మంత్రి కెటిఆర్ అని వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యేడాక్టర్ చెన్నమనేని రమేశ్ బాబు అన్నారు

మంగళవారం ఎం.ఎల్.ఏ రమేష్ గారు అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో,అలాగే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో జాతీయ మహిళా దినోత్సవ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఆడపడుచులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేవలం మహిళల పేరు మీద దేశంలో ఇస్తున్న రాష్ట్రం తెలంగాణేనని, కల్యాణ లక్ష్మి పథకం కింద 1 లక్ష ఇస్తున్న రాష్ట్రం తెలంగాణేనని, 6.5 లక్షల మంది బీడీ కార్మికులకు రూ. 2116 పెన్షన్ యిస్తున్న రాష్ట్రం తెలంగాణేనని, విడో పెన్షన్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. వైద్య రంగంలో 2014కి ముందు 29% ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగితే నేడు 50%కు చేరాయన్నారు. కేసీఆర్ కిట్తో పాటు మరియు మహిళలకు 13 వేల ఆర్థిక సహాయం ఇస్తున్నది ఒక తెలంగాణా రాష్ట్రంలోనే అన్నారు. 970 గురుకుల పాఠశాలలు, 33 డిగ్రీ మహిళా కళాశాలలు స్థాపించి వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత తెలంగాణా రాష్ట్రానిదేనన్నారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ స్థాపించి వారికి భరోసా ఇస్తున్న రాష్ట్రం తెలంగాణేనన్నారు. స్త్రీ నిధి ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణేనన్నారు. తెలంగాణా పచ్చాక కేసీఆర్ గారు రెండు వర్గాలకే పెద్ద పీట వేస్తున్నారని అవి మహిళలు, రైతులేనన్నారు. మహిళామణులు మాట్లాడిన ప్రతి మాటకు నేను ఏకీభవిస్తున్నానని, మీ అభ్యున్నతికి అందరం పునరంకితం కావాలని మీరు చేసే కార్యక్రమాలకు మేము అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ .మహిళ మున్సిపల్ కౌన్సిలర్లకు, మహిళ అధ్యాపకులను,ఆశ వర్కర్లను

సత్కరించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి ,కమిషనర్ కమిషనర్ శ్యాంసుందర్రావు టీఆర్ఎస్ ,వేములవాడ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు,కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులు టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అధిక వృద్ధి తాలూకు జోరును అలాగే కొనసాగించడం కోసం ఈ బడ్జెటులో అనేక నిర్ణయాలను ప్రభుత్వం తీసుకొంది

న్యూఢిల్లీ, మార్చి 8:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న 'వృద్ధి ని మరియు ఆకాంక్షభరిత ఆర్థిక వ్యవస్థ ను దృష్టి లో పెట్టుకొని ఆర్థిక సహాయాన్ని అందించడం' అనే అంశం పై ఏర్పాటైన బడ్జెటు అనంతర వెబినార్ ను ఉద్దేశించి ప్రసంగించారు. ఇది బడ్జెటు సమర్పణ తరువాత ప్రధాన మంత్రి ప్రసంగించిన వెబినార్ లలో పదో వెబినార్.

ప్రధాన మంత్రి తన ప్రసంగం మొదట్లో 'మహిళ ల అంతర్జాతీయ దినం' సందర్భం లో అభినందనల ను తెలియజేశారు. భారతదేశం లో ఒక మహిళ ఆర్థిక మంత్రి పదవి లో ఉన్నారని, ఆమె ఇటువంటి పురోగమన ప్రధానమైనటువంటి బడ్జెటు ను అందించారని ప్రధాన మంత్రి అన్నారు.

వందేళ్ళ లో ఒకసారి తలెత్తిన మహమ్మారి అనంతరం భారతదేశ ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేగాన్ని పుంజుకొంటోంది, మరి ఇది మన ఆర్థికపరమైన నిర్ణయాలు, ఇంకా ఆర్థిక వ్యవస్థ తాలూకు బలమైన పునాది కి అద్దం పడుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. అధిక వృద్ధి తాలూకు జోరు ను అలాగే కొనసాగించడం కోసం ప్రభుత్వం ఈ బడ్జెటు లో అనేక చర్యల ను తీసుకొంది అని ఆయన చెప్పారు. "విదేశీ మూలధన ప్రవాహాల ను మరింత గా రప్పించడం, మౌలిక సదుపాయాల సంబంధి పెట్టుబడి కి పన్నుల ను తగ్గించడం, ఎన్ఐఐఎఫ్, గిఫ్ట్ సిటీ, సరికొత్త డిఎఫ్ఐ ల వంటి నూతన సంస్థల ను ఏర్పాటు చేయడం వంటి వాటి ద్వారా మేం ఆర్థికపరమైన, ఇంకా ఆర్థిక సహాయం పరమైన వృద్ధి ని పరుగులు పెట్టించేందుకు ప్రయత్నం చేశాం" అని ఆయన అన్నారు. "ఆర్థిక రంగం లో డిజిటల్ టెక్నాలజీ ని విరివి గా ఉపయోగించడాని కి ప్రభుత్వం కట్టుబడి ఉండడం అనేది ప్రస్తుతం తదుపరి స్థాయి కి చేరుకొంటున్నది. 75 డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లు కావచ్చు, లేదా 75 జిల్లాల లో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) కావచ్చు.. ఇవి మా యొక్క దార్శనికత ను చూపుతున్నాయి" అని ఆయన వివరిపంచారు.

ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఆయా ప్రోజెక్టుల కు ఆర్థిక సహాయాన్ని అందించడాని కి వేరు వేరు నమూనాల ను అన్వేషించడం ద్వారా ఇతర దేశాల పై ఆధార పడడాన్ని ఎలాగ తగ్గించుకోవచ్చో అనేది ఆలోచించవలసిన అవసరం ఉందని స్పష్టంచేశారు. ఉదాహరణ కు పిఎమ్ గతిశక్తి నేశనల్ మాస్టర్ ప్లాన్ అనేది ఆ తరహా చర్యల లో ఒకటి అని ఆయన చెప్పారు.

దేశాన్ని సంతులిత రీతి న అభివృద్ధి చేసే దిశ లో ఆకాంక్షభరిత జిల్లాల కార్యక్రమం గాని, లేదా భారతదేశం లో తూర్పు ప్రాంతాలు మరియు ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి గాని.. ఈ విధమైన పథకాల కు ఉన్నటువంటి ప్రాముఖ్యాన్ని గురించి ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు

భారతదేశాని కి ఉన్న ఆకాంక్షలు, మరి అలాగే స్థూల, చిన్న, మధ్యతరహా వాణిజ్య సంస్థ (ఎమ్ఎస్ఎమ్ఇ) ల బలం.. ఈ రెండిటికి మధ్య గల లంకె ను గురించి ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. "ఎమ్ఎస్ఎమ్ఇ లను బలపరచడం కోసం మేం అనేక మౌలిక సంస్కరణల ను ప్రవేశపెట్టాం. కొత్త పథకాల ను తీసుకువచ్చాం. ఈ సంస్కరణ ల సాఫల్యం వాటికి ఆర్థిక సహాయాన్ని పరిపుష్టం చేయడం పైన ఆధారపడుతుంది"అని ఆయన అన్నారు.

## ఎటు చూసినా పచ్చని పొలాలు.. హైదరాబాద్ నుంచి గద్వాల్ దాకా ధాన్యపు రాశులే: సీఎం కేసీఆర్

వనపర్తి, మార్చి 8: : గద్వాల్ ఎమ్మెల్యే తండ్రి చనిపోతే పలకరించడానికి హైదరాబాద్ నుంచి తాను బస్సులో వెళ్లానని.. ఆ సమయంలో హైదరాబాద్ నుంచి గద్వాల్ దాకా ఎక్కడ చూసినా వడ్ల రాశులే కనిపించాయని.. ఎటు చూసినా భూములు పచ్చగా ఉన్నాయని సీఎం కేసీఆర్ అన్నారు. వనపర్తి జిల్లా వేదికగా మన ఊరు ? మన బడి కార్యక్రమానికి సీఎం కేసీఆర్ ఇవ్వాల శ్రీకారం చుట్టారు. మన ఊరు ? మన బడి పైలాన్‌ను సీఎం కేసీఆర్, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ కలిసి ఆవిష్కరించారు. ఆ తర్వాత వనపర్తి జిల్లా కలెక్టరేట్‌ను కేసీఆర్ ప్రారంభించారు. భారీ బహిరంగ సభలో పాల్గొన్న కేసీఆర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈసందర్భంగా మన రాష్ట్ర, దేశ, ప్రపంచ మహిళలందరికీ కూడా నా తరుపున, మన రాష్ట్రం తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. యత్ర నార్యంతు పూజ్యంతే.. తత్ర రమంత దేవతా అని చెప్పి ఎక్కడ స్త్రీలు పూజించబడతరో దేవతలు సంచరిస్తూ ఉంటారని చెప్పారు. తెలంగాణలో కూడా మన పేదింటి బిడ్డలను ఆదుకోవడానికి అనేక కార్యక్రమాలను మనం తీసుకుంటున్నాం. అవన్నీ మీ కళ్ల ముందట ఉన్నయి. అవన్నీ నేను మళ్లీ చెప్పను. ఎక్కువ సమయం కూడా తీసుకోను. అంతకంటే ముందు వనపర్తి జిల్లా అయితదని కూడా ఎవ్వరూ కలగనలేదు. మన కళ్ల ముందే కనిపిస్తున్నాయి అన్నీ. ఇంతకుముందే మెడికల్ కాలేజీకి కూడా శంకుస్థాపన చేసి వస్తున్నా. దీన్ని సుసాధ్యం చేసుకున్నందుకు మంత్రి నిరంజన్ రెడ్డి, వనపర్తి జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. గతంలో చాలాసార్లు మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చి కండ్లల్లో కన్నీరు పెట్టుకొని వెళ్లా. ఏడ్చి ఏడ్చి ప్రజల కండ్లలో ఇంకిపోయిన నీళ్లు, ఎండిపోయిన బోరుబావులు.. ఇవి ఆనాటి బాధలు. ఎన్నో రకాల బెదిరింపులు.. అవమానాలు.. కేసీఆర్ నిన్ను చంపేస్తం అని ఒకరు.. వ్యక్తిగతంగా నన్ను తిట్టినా.. ఓర్పుతో.. మీ దీవనతో పనిచేస్తే రాష్ట్రం వచ్చింది.

కచ్చితంగా ఉద్యమ జెండా పాలనలో ఉంటేనే న్యాయం జరుగుతుందని మీరు మాకు అధికారం ఇచ్చారు. ఒక్కసారి కాదు రెండు సార్లు ఇచ్చారు. తెలంగాణ రాకముందు ఆనాడు మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ లేదు. నేడు ఐదు మెడికల్ కాలేజీలు మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నాయి. ఆనాడు కావాలని పక్షపాత వైఖరితో ఉన్న తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీ దద్దమ్మల్లా ఉంటే.. ఇప్పుడు మొండిపట్టతో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా పూర్తి చేసుకున్నాం. దాని వల్ల ఇప్పుడు వనపర్తి జిల్లా సస్యశ్యామలం అయింది. హైదరాబాద్ నుంచి గద్వాల్ దాకా ధాన్యపు రాశులు చూశా. అద్భుతమైన పంటలతో నేడు పాలమూరు జిల్లా పాలు కారుతోంది. పాలమూరు ఎత్తిపోతల పథకం కూడా త్వరలో పూర్తి చేస్తే.. బ్రహ్మాండమైన పర్రజువ తునుక మహబూబ్ నగర్ జిల్లా.

తెలంగాణ వచ్చినప్పుడు కరెంట్ లేదు.. మంచినీళ్లు లేవు.. సాగునీరు లేదు.. వలసలు.. భయంకరమైన బాధలు.. ఆకలి చావులు.. ఈరోజు నేను పేపర్లలో చూసి గర్వపడుతున్నా. రాయచూర్ ప్రాంతం నుంచి మనకు కూలీలుగా వస్తున్నరు. కర్నూలు జిల్లా నుంచి వస్తున్నారు. యావత్ తెలంగాణలో 11 రాష్ట్రాల నుంచి వలస కూలీలు వచ్చి మన దగ్గర ఉత్పత్తి అయ్యే పనిలో వాళ్ల జీవితాన్ని గడుపుతున్నారు. 7 ఏళ్లు కడుపు గట్టుకొని అవినీతి రహితంగా పనిచేస్తే ఈ అభివృద్ధి సాధ్యం అయింది.. అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33% రిజర్వేషన్: అమిత్ షా

లఖ్‌నవూ, మార్చి 8:: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రిపుర రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించబోతున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. త్రిపురలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటై నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా రాజధాని అగర్తలాలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిపురలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి చేసిన అభివృద్ధిని, మున్ముందు చేయబోయే పన